VC NEWS
# వేగుచుక్క
పీడిత ప్రజల గొంతుక...
TELUGU DAILY NEWS
www.veguchukkanews.com
శుక్రవారం 15 మార్చి 2024
సంపుటి.01 సంచిక.210




# ఏడాదికి 3500 ఇళ్ల నిర్మాణం చేస్తాం

**ప్రతీ నియోజకవర్గంలోనూ నిర్మిస్తాం**

**మంత్రులు ఉత్తమ్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**హుజూర్ నగర్:** సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలోని సీతారామ స్వామి గుట్టపై పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్ శంకుస్థాపన చేశారు. రూ.74.80 కోట్లతో 2160 సింగిల్ బెడ్రూం ఫ్లాట్ ల నిర్మాణానికి శంకుస్థాపన, పైలాన్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. మాజీ సీఎం కేసీఆర్ కావాలనే ఇళ్లను పూర్తి కాకుండా చేశారని అన్నారు. ప్రతీ నియోజకవర్గంలో ఏడాదికి 3500 ఇళ్ల నిర్మాణం చేస్తామని తెలిపారు.

రేషన్ కార్డులు లేకున్నా ప్రభుత్వ పథకాలు అందుతాయని చెప్పారు. హుజూర్ నగర్ లో ఎవరైనా అక్రమాలకు పాల్పడితే ఊరుకునేది లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. అప్పుల్లో ఉన్న రాష్ట్రాన్ని అందరం కలిసి బయటికి తెచ్చేలా కృషి చేస్తున్నామని అన్నారు. కాళేశ్వరంలో చేసిన తప్పుడు విధానాలతో ప్రస్తుతం నీళ్లున్నా వాడుకోలేకపోతున్నామని తెలిపారు. గత పాలకుల శాపాలు ఇప్పుడు ఉపేక్షించేది లేదని పేర్కొన్నారు. భద్రాద్రి, యాదాద్రి పేరుతో దోచుకోవడానికి ప్రచారంలో బాగా వాడుకున్నారని ఆరోపించారు. ధరణిలో ఎలా ల్యాండ్ మాయ చేశారో త్వరలో ప్రజల ముందుకు తీసుకొస్తామని మంత్రి పొంగులేటి తెలిపారు.

# మరో ఇద్దరికి కేసీఆర్ గ్రీన్‌సిగ్నల్

**మల్కాజిగిరి పార్లమెంటు అభ్యర్థిగా రాగిడి లక్ష్మారెడ్డి**

**ఆదిలాబాద్ పార్లమెంటు స్థానం నుంచి ఆత్రం సక్కు**

**మరో రెండు ఎంపీ స్థానాలు ప్రకటించిన బీఆర్ఎస్**





ఆత్రం సక్కు



లక్ష్మారెడ్డి

**హైదరాబాద్:** పార్లమెంట్ ఎన్నికలకు పోటీ చేసే మరో ఇద్దరు అభ్యర్థుల పేర్లను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రకటించారు. తాజాగా.. మల్కాజిగిరి, ఆదిలాబాద్ ఎంపీ స్థానాలను అభ్యర్థులను వెల్లడించారు. మల్కాజిగిరి పార్లమెంటు స్థానానికి రాగిడి లక్ష్మారెడ్డి పేరును ఖరారు చేయగా.. ఆదిలాబాద్ పార్లమెంటు స్థానం నుంచి ఆత్రం సక్కు పేరును గులాబీ బీస్ ప్రకటించారు. ముఖ్య నేతలతో జరిపిన చర్చల అనంతరం అభ్యర్థులను ప్రకటించారు.తాజాగా ఇద్దరు అభ్యర్థుల ప్రకటనతో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థుల జాబితా 11కి చేరింది. ఇంకా 6 ఎంపీ స్థానాలకు అభ్యర్థులను బీఆర్ఎస్ ప్రకటించాల్సి ఉంది. కాగా, తొలి జాబితాలో బీఆర్ఎస్.. ఐదుగురు అభ్యర్థులను ప్రకటించింది. ఖమ్మం లోక్‌సభ స్థానం నుంచి సిట్టింగ్ ఎంపీ నామా నాగేశ్వర్‌రావు, మహబూబాబాద్ (ఎస్టీ రిజర్వ్) స్థానం నుంచి సిట్టింగ్ ఎంపీ మాలోత్ కవిత, కరీంనగర్ నుంచి మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, పెద్దపల్లి (ఎస్సీ రిజర్వ్) స్థానం నుంచి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మహబూబ్ నగర్–మన్నె శ్రీనివాస్ రెడ్డిలను ఖరారు చేసింది. అటు.. చేవెళ్ల లోక్‌సభ స్థానం నుంచి కాసాని జ్ఞానేశ్వర్, వరంగల్ నుంచి కడియం శ్రీహరి కుమార్తె కడియం కావ్యకు అవకాశం ఇచ్చారు.

# వచ్చే ఎన్నికల్లో పోటీ చేయను..



**మాజీమంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి కీలక ప్రకటన**

**హైదరాబాద్:** మాజీమంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి కీలక ప్రకటనచేశారు. వచ్చే ఎన్నికల్లో తాను పోటీ చేయనని తెలిపారు. ఇదిలా ఉంటే.. తాను పార్టీ మారుతున్నట్లు వస్తున్న వార్తల్లో నిజం లేదని పేర్కొన్నారు. ఐదేళ్లు బీఆర్ఎస్ ను వదిలేది లేదని తేల్చి చెప్పారు. ప్రస్తుతం తన వయసు 71 సంవత్సరాలని..

ఈ సమయంలో పార్టీ మారే అవకాశం లేదన్నారు. ఈ ఐదేళ్లు ప్రజా సేవ చేసి, రాజకీయాల నుంచి వైదొలుగుతానని మల్లారెడ్డి తెలిపారు.

# తెలంగాణకు ప్రధాని మోదీ రాక



**నేడు మల్కాజిగిరిలో రోడ్ షో..**

**మల్కాజిగిరి నుంచి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం**

2 లో

# రాష్ట్ర బిజెపికి మరో షాక్

**సిఎం రేవంత్‌తో జితేందర్ రెడ్డి భేటీ**

**కాంగ్రెస్‌లో చేరేందుకు మాజీ ఎంపి ఆసక్తి**

**బిజెపి టిక్కెట్ నిరాకరణతో పార్టీ మారేందుకు నిర్ణయం**

2 లో



# గ్రూప్-1 దరఖాస్తుల గడువు పొడిగింపు




**గ్రూప్-1 దరఖాస్తుల గడువును తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) పొడిగించింది.**


**హైదరాబాద్ :** గ్రూప్–1 ఉద్యోగ నియామక పరీక్షకు దరఖాస్తుల గడువును తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పొడిగించింది. అభ్యర్థులకు మరో రెండు రోజులపాటు అవకాశం కల్పించింది. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న 563 గ్రూప్–1 పోస్టుల భర్తీకి గత నెల 19న నోటిఫికేషన్ విడుదలైంది. ఫిబ్రవరి 23 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరిస్తోంది. బుధవారం వరకు 2.7 లక్షలకు పైగా దరఖాస్తులు అందినట్టు టీఎస్‌పీఎస్సీ తెలిపింది. షెడ్యూల్ ప్రకారం గురువారం సాయంత్రం 5గంటలకు గడువు ముగియడంతో.. మరో రెండ్రోజుల పాటు పొడిగిస్తున్నట్టు ప్రకటించింది. దీంతో ఇంకా దరఖాస్తు చేసుకోని వారు ఆన్‌లైన్ https://www.tspsc.gov.in/ ద్వారా అప్లై చేసుకోవచ్చు. గ్రూప్–1 ప్రిలిమ్స్ పరీక్షను జూన్ 9న, మెయిన్స్ అక్టోబర్ 21నుంచి నిర్వహించనున్నట్లు ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే.

# సింగరేణిలో 327 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ

హైదరాబాద్: సింగరేణి బొగ్గు గనుల సంస్థలో 327 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ అయింది. ఎగ్జిక్యూటివ్ కేడర్ కేటగిరిలో.. మేనేజ్మెంట్ ట్రైనీ (ఈ అండ్ ఎం) పోస్టు లు 42, మేనేజ్మెంట్ ట్రైనీ (సిస్టమ్స్) పోస్టులు 7, నాన్ ఎగ్జిక్యూటివ్ కేడర్ కేటగిరిలో జూనియర్ మైనింగ్ మేనేజర్ ట్రైనీ పోస్టులు 100, అసిస్టెంట్ ఫోర్ మెన్ ట్రైనీ (మెకానిక ల్) పోస్టులు 9, అసిస్టెంట్ ఫోర్ మెన్ ట్రైనీ (ఎలక్ట్రికల్) పోస్టులు 24, ఫిట్టర్ ట్రైనీ పోస్టులు 47, ఎలక్ట్రిషన్ ట్రైనీ పోస్టులు 98 అందులో ఉన్నాయి. ఈనెల 15 నుంచి వచ్చే నెల 4 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనున్నా రు. గరిష్ట వయోపరిమితి 30 ఏళ్లు కాగా, ఎస్సీ, ఎస్టీ , బీసీ, వికలాంగ అభ్యర్థులకు ఐదేళ్ల వయోపరిమితి సడలింపు వర్తించనుంది. పూర్తి వివరాల కోసం సంస్థ వెబ్‌సైట్ www.scclmines.com ను సంప్రదించాలని సంస్థ యాజమాన్యం తెలిపింది.

# టెట్ నిర్వహణకు ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్

**హైదరాబాద్:** తెలంగాణలో 3 లక్షల మంది అభ్యర్థులకు కాంగ్రెస్ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్రంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నిర్వహణకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. డీఎస్సీ కంటే ముందే టెట్ నిర్వహించేందుకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. ఈ మేరకు విద్యాశాఖ కమిషనర్ కు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలో.. త్వరలో టెట్ నోటిఫికేషన్ విడుదల కానుంది. వీలైనంత ఎక్కువ మంది డీఎస్సీ రాసే అవకాశం కల్పించాలని సర్కార్ చూస్తోంది. ఇదిలా ఉంటే.. తెలంగాణలో మెగా డీఎస్సీ (%ూ ఱూజ% 2024) దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం కాగా.. మార్చి 4 నుంచి ఏప్రిల్ 2 వరకు ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. మరోవైపు.. 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నోటిఫికేషన్ విడుదల చేసింది. మొత్తం ఉద్యోగాల్లో 2,629 స్కూల్ అసిస్టెంట్ పోస్టులు ఉండగా..



727 భాషా పండితులు, 182 పీఈటీలు, 6,508 ఎస్జీటీలుబీ స్పెషల్ ఎడ్యుకేషన్‌కు సంబంధించి 220 స్కూల్ అసిస్టెంట్, 796 ఎస్జీటీ పోస్టులు ఉన్నాయి. కాగా.. తెలంణలో హైదరాబాద్‌లో 878 అత్యధిక ఖాళీలు ఉండగా.. నల్గొండ జిల్లాలో 605, నిజామాబాద్‌లో 601, ఖమ్మం 757, సంగారెడ్డి 551, కామారెడ్డి 506 చొప్పున ఖాళీలు ఉన్నాయి. అయితే వాటిని భర్తీ చేయనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ మాట్లాడుతూ.. టెట్ నిర్వహణకు తెలంగాణ సర్కారు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని తెలిపారు. డీఎస్సీ కంటే ముందే నిర్వహించుకునే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం జీవో ఇచ్చిందని పేర్కొన్నారు. దీంతో 3 లక్షల మంది నిరుద్యోగులకు మేలు జరుగుతుందని ఆయన చెప్పారు. ప్రజా ప్రభుత్వం నిరుద్యోగులపక్షాన ఉంటుంది అనడానికి ఇదే నిదర్శనం అని అన్నారు.

## తెలంగాణలో నేటి నుంచి ఒంటిపూట బడులు

హైదరాబాద్: రాష్ట్రంలోని అన్ని పాఠశాలలు ఈ నెల 15 నుంచి ఒంటిపూట తరగతులు నిర్వహించాలని పాఠశాల విద్యాశాఖ ఆదేశించింది. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు తరగతులు నిర్వహించాలని చెప్పింది. ప్రభుత్వ పాఠశాలలతోపాటు ఎయిడెడ్, ప్రైవేటు యాజమాన్యాలన్నీ ఈ నిబంధనలు తప్పకుండా పాటించాలని స్పష్టం చేసింది.ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని 12.30 గంటల నుంచి అమలు చేయాలని, పిల్లలకు మధ్యాహ్న భోజనాన్ని అందించిన తర్వాతే ఇంటికి పంపించాలని నిర్దే శించింది. పదోతరగతి పరీక్షలు ఈ నెల 18 నుంచి ప్రారంభం కానుండటంతో పరీక్షా కేంద్రాలుగా ఉన్న స్కూళ్లను మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 5 గంటల వరకు నిర్వహించాలని చెప్పింది.2023%--%24 విద్యా సంవత్సరానికి ఏప్రిల్ 23వ తేదీ పాఠశాలలకు చివరి పని దినంగా విద్యాశాఖ నిర్దేశించింది. దీంతో అప్పటివరకు ఒంటిపూట బడులే నిర్వహిస్తారు. రాష్ట్రంలోని అన్ని యాజమాన్యాల పాఠశాలలకు ఈ సమాచారాన్ని పంపాలని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ దేవసేన జిల్లా విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.

## తెలంగాణలో ముగ్గురు ఐఎఎస్ బదిలీ

**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలో ముగ్గురు ఐఏఎస్ అధికారులు బదిలీ అయ్యారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి గురువారం ఉదయం ఉత్తర్వులు జారీ చేశారు. ముగ్గురిలో ఇద్దరు ఐఏఎస్‌లకు పోస్టింగ్‌లు రాగా.. ఒకరిని బదిలీ చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ జాయింట్ సెక్రెటరీగా శివలింగయ్య నియమితులయ్యారు. గతంలో జనగామ కలెక్టర్‌గా ఉన్న ఆయన బదిలీలో భాగంగా జిఏడిలో రిపోర్ట్ చేశారు. అలాగే వరంగల్ అడిషనల్ కలెక్టర్ అశ్విని తనాజీని వరంగల్ మున్సిపల్ కమిషనర్‌గా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యారు. వీరితో పాటు బీసీవెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ అడిషనల్ డైరెక్టర్‌గా ఉన్న మల్లయ్య బట్టు.. తెలంగాణ రాష్ట్ర ఎడ్యుకేషన్ ఇన్ఫాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్(టీఎస్ఈడబ్ల్యూఐడీసీ) ఎండీగా నియమితులయ్యారు.

## సిఎఎను వెనక్కి తీసుకునే ప్రసక్తి లేదు

**న్యూఢిల్లీ:** సీఏఏను ఎప్పటికీ వెనక్కి తీసుకోబోమని హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. రాజ్యాంగం ప్రకారం ఏ దేశ ముస్లింలైనా భారతీయ పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. సార్వత్రిక ఎన్నికల వేళ కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ)పై ప్రతిపక్షాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ప్రతిపక్ష కాంగ్రెస్ సహా తృణమూల్, సీపీఐ, ఆప్, సమాజ్‌వాదీ, డీఎంకే తదితర పార్టీలు ఈ చట్టాన్ని ఇప్పటికే వ్యతిరేకించాయి. తమ రాష్ట్రాల్లో ఈ చట్టాన్ని అమలు చేయబోమని స్పష్టం చేస్తున్నాయి. ఈ చట్టాన్ని కేంద్రం వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్లు కూడా వెల్లువెత్తున్నాయి. పలువురు ఈ చట్టానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిరసనలు తెలుపుతున్నారు. ఈ నేపథ్యంలో సీఏఏ అంశంపై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా స్పందించారు. సీఏఏను ఎప్పటికీ వెనక్కి తీసుకోబోమని హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. రాజ్యాంగం ప్రకారం ఏ దేశ ముస్లింలైనా భారతీయ పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అయితే, ఇప్పుడు తీసుకొచ్చిన చట్టం మాత్రం విభజన కారణంగా పాకిస్థాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్ దేశాల్లో మతపరమైన హింసను ఎదుర్కొంటూ భారతదేశానికి రావాలని నిర్ణయించుకున్న ముస్లిమేతర మైనారిటీల కోసం ఉద్దేశించినదని షా వెల్లడించారు. ఇదే సందర్భంలో విపక్షాలపై అమిత్ షా తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రతిపక్షాలకు ఏ పనీ లేదని అన్నారు. సర్జికల్ స్ట్రైక్స్, ఎయిర్ స్ట్రైక్స్‌ను కూడా స్వార్థ రాజకీయాల కోసం చేసినట్లు వారు విమర్శిస్తుం టారని వ్యాఖ్యానించారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా చర్యలు తీసుకోకూడదా..? అని షా ప్రశ్నించారు. ఆర్టికల్ 370 రద్దును కూడా రాజకీయ లబ్ది కోసం చేసినట్లు ప్రతిపక్షాలు పేర్కొన్నాయని అమిత్ షా మండిపడ్డారు. తాము అధికారంలోకి వస్తే చట్టాన్ని ఉపసంహరిస్తామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారని అన్నారు. వారు ఎన్నటికీ అధికారంలోకి రాలేరని, మోదీ సర్కారు తీసుకొచ్చిన ఈ చట్టాన్ని రద్దు చేయడం అసాధ్యమని షా పేర్కొన్నారు. భారత పౌరసత్వం కోసం అందరికీ తలుపులు తెరిచే ఉన్నాయని ఈ సందర్భంగా అమిత్ షా పేర్కొన్నారు. సీఏఏ రాజ్యాంగ విరుద్ధమని విపక్షాలు చేస్తున్న వాదనలో వాస్తవం లేదన్నారు. అది ఆర్టికల్ 14కు ఎలాంటి భంగం కలిగించదని వెల్లడించారు. ఈ చట్టంపై దేశవ్యాప్తంగా అవగాహన కల్పిస్తామని తెలిపారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకొన్నది. నాలుగేండ్ల కిందట ఆమోదం పొందిన వివాదాస్పద పౌరసత్వ సవరణ చట్టం-2019 (సీఏఏ)ను తాజాగా అమల్లోకి తీసుకొచ్చింది. ఈ మేరకు సోమవారం సాయంత్రం నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే అర్హులైన వారు భారత పౌరసత్వం కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు వీలుగా ఓ పోర్టల్‌ను కూడా ప్రారంభించారు. వెబ్ పోర్టల్‌ను కేంద్ర హోంమంత్రిత్వ శాఖ మంగళవారం అందుబాటులోకి తెచ్చింది.

## టెన్త్ పరీక్షలకు పక్కాగా ఏర్పాట్లు

**జనగామ:** పదో తరగతి వార్షిక పరీక్షల నేపథ్యంలో జిల్లా విద్యాశాఖ అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. రెగ్యులర్ విద్యార్థుల కోసం, సప్లిమెంటరీ విద్యార్థులకు సెంటర్లు ఏర్పాటు చేశారు. పరీక్షల నిర్వహణకు ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు ఫ్లయింగ్,స్కాడ్, డిపార్ట్‌మెంట్ బృందాలు ఏర్పాటు చేశారు.పరీక్ష ప్రారంభానికి అరగంట ముందుగానే కేంద్రంలోకి అనుమతిస్తారు. ఉష్ణోగ్రతలు పెరగడంతో తాగునీరు, ప్రత్యేక వైద్య సదుపాయం, రవాణా సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నారు. ఈ సారి ప్రత్యేకంగా ప్రతీ కేంద్రానికి సిట్టింగ్ స్క్వాడ్‌గా నియమిస్తున్నారు. పరీక్షలను పరిశీలించేందుకు రాష్ట్రస్థాయి నుంచి జిల్లా పరిశీలకులుగా ఒకరు ఉంటారు. ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత స్థానాన్ని దక్కించుకునేందుకు జిల్లా విద్యాశాఖ అధికారి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రత్యేక తరగతుల నిర్వహణ, బోధనా విధానంలో మార్పులు తేవడంతో ఈసారి మెరుగైన ఫలితాలు వస్తాయని భావిస్తున్నారు.

## రాష్ట్ర బిజెపికి మరో షాక్

**హైదరాబాద్:** రాష్ట్ర బీజేపీకి బిగ్ షాక్ తగిలింది. ఎంపీ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ టికెట్ ఆశించి భంగపడ్డ మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి కాంగ్రెస్‌లోకి వెళ్లాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో జితేందర్ గురువారం సీఎం రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. చర్చలు జరిపిన అనంతరం కాంగ్రెస్‌లోకి రావడానికి ఆయన సుముఖత వ్యక్తం చేశారు. బీజేపీ నుంచి మహబూబ్ నగర్ ఎంపీ టికెట్ ఆశించిన జితేందర్ రెడ్డికి షాక్‌నిస్తూ ఆ టికెట్‌ని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణకు కేటాయించారు. దీంతో తీవ్ర అసంతృప్తికి గురైన జితేందర్ కాంగ్రెస్‌లోకి వెళ్లాలని నిర్ణయించుకున్నారు. గురువారం కుటుంబ సభ్యులతో కలిసి సీఎం నివాసానికి వెళ్లిన రేవంత్ రెడ్డిని కలిశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పట్నం మహేందర్ రెడ్డిలు ఆయను సీఎం నివాసానికి తీసుకెళ్లారు. మహబూబ్ నగర్ ఎంపీ సీటును బీజేపీ హైకమండ్.. డీకె అరుణకు కేటాయించడంతో జితేందర్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఆయన త్వరలోనే కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. పార్లమెంట్ ఎన్నికల ముందు తెలంగాణలో రాజకీయ నాయకులు ఒక పార్టీ నుంచి మరో పార్టీలోకి జంప్ అవుతున్నారు. ముఖ్యంగా బీఆర్ఎస్ నేతలు.. కేసీఆర్ కు షాకిస్తూ ఇతర పార్టీల్లోకి జంప్ అవుతున్నారు. మరోవైపు, బీజేపీ.. రాష్ట్రంలో మెజార్టీ ఎంపీలు గెలుపే లక్ష్యంగా పావులు కదుపుతోంది. ఇందులో భాగంగా పలువురు బలమైన బీఆర్ఎస్ అభ్యర్థులను పార్టీలో చేర్చుకుని ఎంపీ టికెట్లను కేటాయించింది. ఈ క్రమంలో మాజీ ఎంపీ , సీనియర్ బీజేపీ నేత జితేందర్ రెడ్డికి టిక్కెట్ నిరాకరించారు. మహబూబ్ నగర్ టిక్కెట్‌ను జితేందర్ రెడ్డి ఆశించారు. అయితే ఆ స్థానాన్ని డీకే అరుణకు ఇచ్చారు. అసంతృప్తికి గురైన జితేందర్ రెడ్డితో కాంగ్రెస్ నేతలతో చర్చలు జరిపింది. ప్రస్తుతం మల్కాజిగిరి కోసం బలమైన అభ్యర్థి కోసం కాంగ్రెస్ వెదుకుతోంది. జితేందర్ రెడ్డికి అక్కడ అవకాశం కల్పిస్తామని ఆఫర్ ఇచ్చినట్లుగా తెలుస్తోంది. 2019 ఎన్నికల సందర్భంగా జితేందర్ రెడ్డికి కేసీఆర్ టిక్కెట్ నిరాకరించారు. సిట్టింగ్ ఎంపీగా ఉన్న ఆయనకు టిక్కెట్ ఇవ్వకపోవడంతో బీజేపీలో చేరారు. అప్పటికి డీకే అరుణక బీజేపీ టిక్కెట్ ఖరారు చేసింది. దీంతో ఆయన ఎన్నికల్లో పోటీ చేయకుండా డీకే అరుణ కోసం ప్రచారం చేశారు. స్వల్ప తేడాతో డీకే అరుణ పరాజయం పాలయ్యారు. అయితే ఆ తర్వాత ఎంపీ టిక్కెట్ కోసం ఇద్దరు నేతలు గట్టిగా ప్రయత్నించారు. ఒకరిని అసెంబ్లీకి పోటీ చేయించేందుకు హైకమాండ్ ప్రయత్నించింది. కానీ ఇద్దరూ పోటీ చేయలేదు. మహబూబ్ నగర్ అసెంబ్లీ స్థానం నుంచి జితేందర్ రెడ్డి కుమారుడికి చాన్సిచ్చారు. కానీ ఆయన ఘోరంగా ఓడిపోయారు. ఈ క్రమంలో ఎపీ టిక్కెట్ కోసం కూడా జితేందర్ రెడ్డి ప్రయత్నించారు. కానీ డీకే అరుణ గత ఎన్నికల్లో స్వల్ప తేడాతోనే పరాజయం పాలు కావడంతో ఆమెకే చాన్సివ్వాలని నిర్ణయించు కున్నారు. వరుసగా రెండోసారి ఎన్నికల్లో పోటీ చేయకుండా ఉంటే రాజకీయ భవిష్యత్ గందరగోళంలో పడుతుందన్న ఉద్దేశంతో జితేందర్ రెడ్డి పోటీకి సిద్ధమయ్యారు. అయితే మహబూబ్ నగర్ స్థానం నుంచి ఇప్పటికే కాంగ్రెస్ అభ్యర్థిగా వంశీచంద్ రెడ్డి ఉన్నారు. ఆయన సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడిగా కూడా ఉన్నారు. ఆయనను కాదని జితేందర్ రెడ్డికి టిక్కెట్ ఇచ్చే పరిస్థితి లేదు. అందుకే మల్కాజిగిరి స్థానం ఆయనకు ఆఫర్ చేసే అవకాశం ఉన్నట్లుగా తెలుస్తోంది. చర్చలు కొలిక్కి రావడంతోనే రేవంత్ రెడ్డితో జితేందర్ రెడ్డి భేటీ అయ్యారని తెలుస్తోంది. మల్కాజిగిరిలో కాంగ్రెస్ పార్టీకి బలమైన అభ్యర్థి లేరు. పలు పేర్లు పరిశీలనలో వచ్చినప్పటికీ అంత బలమైన నేతలుగా ప్రచారంలోకి రాలేదు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే , నాగర్ కర్నూలు నేత మర్రి జనార్ధన్ రెడ్డి మల్కాజిగిరి నుంచి పోటీ చేయడానికి ఆసక్తి చూపారు. అయితే.. రాష్ట్ర కాంగ్రెస్ నేతలు పెద్దగా ఆసక్తి చూపించలేదు. ప్రత్యామ్నాయంగా జితేందర్ రెడ్డిని ఒప్పించినట్లుగా తెలుస్తోంది. బీఆర్ఎస్ తరపున శంభీపూర్ రాజు పోటీ చేయనున్నారు. జితేందర్ రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి అయితే.. మల్కాజిగిరిలో కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ అన్నట్లుగా పోరు సాగే అవకాశం ఉంది.

# తెలంగాణకు ప్రధాని మోదీ రాక

**హైదరాబాద్:** హైదరాబాద్ వేదికగా ప్రధాని నరేంద్రమోదీ లోక్ సభ ఎన్నికలకు శంఖారావాన్ని పూరించనున్నారు. రేపో మాపో ఎన్నికల్ షెడ్యూల్ విడుదల కానుందన్న సంకేతాల నేపథ్యంలో.. మల్కాజ్ గిరిలో శుక్రవారం ప్రధాని నరేంద్రమోదీ రోడ్ షో నిర్వహించనున్నారు. మల్కాజ్ గిరి నియోజకవర్గం నుంచి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టనున్నారు. లోక్ సభ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించి.. మరోసారి కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని భావిస్తోన్న బీజేపీ.. హైదరాబాద్ లో మల్కాజ్ గిరి స్థానంపై ప్రత్యేక దృష్టి పెట్టింది. సికింద్రాబాద్ సిట్టింగ్ స్థానం సహా మల్కాజ్ గిరి, చేవెళ్ల, హైదరాబాద్ స్థానాలపై ఫోకస్ పెట్టింది కమలదళం. వరుసగా జాతీయ నేతలు తెలంగాణకు క్యూ కడుతున్నారు. రెండ్రోజుల క్రితం హెూంమంత్రి అమిత్ షా నగరంలో పర్యటించగా.. 10 రోజుల వ్యవధిలోనే ప్రధాని మోదీ రెండవసారి రాష్ట్రానికి వస్తుండటం గమనార్హం. నగర శివార్లలోని పటాన్ చెరులో జరిగిన బహిరంగ సభలో మోదీ ఇటీవలే పాల్గొన్న విషయం తెలిసిందే.



లోక్ సభ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న బీజేపీ.. నగర ఓటర్లను ఆకట్టుకునేందుకు రోడ్ షో లు నిర్వహిస్తోంది. శుక్రవారం మల్కాజ్ గిరిలో సుమారు 5 కిలోమీటర్ల మేర రోడ్ షో నిర్వహించనుంది. ఈ రోడ్ షో లో ప్రధాని నరేంద్రమోదీ పదేళ్లలో జరిగిన పాలన, కేంద్రం ప్రవేశ పెట్టిన పథకాలు, సాధించిన విజయాలు, చేసిన అభివృద్ధి పనుల గురించి ప్రసంగించనున్నారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో హైదరాబాద్ లో పోలీసులు ఆంక్షలు విధించారు. మార్చి 15న మల్కాజ్ గిరిలో జరగనున్న సభలో ప్రధాని పాల్గొననున్నారు.

# కొడుకు రాజకీయ ఎదుగుదలే లక్ష్యం

## అమిత్ ప్రత్యక్ష రాజకీయాల కోసం గుత్తా ఎత్తులు

**నల్గొండ:** జిల్లాలో సీనియర్ బిఆర్ఎస్ నేత,మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మరోమారు వార్తల్లో నిలిచారు. సుదీర్ఘ కాలం రాజకీయాల్లో ఉన్న ఆయన రాష్ట్ర రాజకీయాల్లో తన కుమారుడు అమిత్ ఎదుగుదలను చూసి ఆనందించాలని భావిస్తున్నారు. అందుకోసం ఎంపిగా నిలబెట్టే క్రమంలో రాజకీయ ఎత్తులు వేస్తున్నారు. ఇంతకాలం ప్రత్యక్ష రాజకీయాల్లో ఉన్న గుత్తా ..ఇప్పుడు సైలెంట్‌గా ఉన్నారు. మండలి ఛైర్మన్ అన్నది అత్యున్నతపదవే అయినా రాజకీయంగా పెద్దగా ముందుకు సాగే ఛాన్స్ ఉండదు. మండలి ఛైర్మన్ కావడంతో జిల్లాలో రాజకీయంగా చక్రం తిప్పే స్థానం ఉండదు. దీనికితోడు గుత్తా సుఖేందర్ రెడ్డికి సొంత జిల్లాలోనే కొందరు పొగ పెడుతున్నారని ప్రచారం ఉంది.మండలి ఛైర్మన్‌గా రెండోసారి అవకాశం ఇచ్చినా...తన కొడుకును ఎంపిగా చూడాలన్న కోరికతో ఉన్నారు. ఈ క్రమంలో ఆయన తనయుడు ఇటీవలే సిఎం రేవంత్ రెడ్డి సలహాదారు వేం నరేందర్ రెడ్డితో భేటీ అయ్యారు. భువనగిరి ఎంపి స్థానం కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. గుత్తా సుఖేందర్ రెడ్డి వివాద రహితుడిగా మృదు స్వభావి గా పేరుంది. వార్డు సభ్యుడిగా రాజకీయ అరంగ్రేటం చేసిన గుత్తా టీడీపీ నుంచి 1999లో నల్గొండ ఎంపీగా గెలిచి పార్లమెంట్లో అడుగు పెట్టారు. రాజకీయ సమీకరణాల్లో భాగంగా 2009లో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అదే ఏడాది జరిగిన ఎన్నికల్లో నల్గొండ ఎంపీగా రెండోసారి విజయం సాధించారు. తిరిగి 2014లో వరుసగా మూడోసారి కాంగ్రెస్ ఎంపీగా గెలుపొంది హ్యాట్రిక్ సాధించారు. మారిన రాజకీయ సమీకరణాలతో తన అనుచరులతో కలిసి గుత్తా సుఖేందర్ రెడ్డి గులాబీ కండువా కప్పుకున్నారు. రాష్ట్ర స్థాయిలో సీఎం కేసీఆర్ ఏర్పాటుచేసిన రైతు సమన్వయ సమితి తొలి ఛైర్మన్ గా వ్యవహరించాడు. ఆ తర్వాత ఎమ్మెల్సీగా నామినేట్ అయిన గుత్తా సుఖేందర్ రెడ్డి శాసన మండలి రెండో ఛైర్మెన్ గా 21 నెలలపాటు వ్యవహరించారు. ఆ పదవి నుంచి గుత్తా దిగిపోయిన నాటి నుంచి ఖాళీగానే ఉంది. తిరిగి రెండోసారి 2021 నవంబర్ లో ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నిక య్యారు. అయితే కాంగ్రెస్ నుంచి టిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నప్పటి నుంచి గుత్తా సుఖేందర్ రెడ్డి క్యాబినెట్ లో బెర్త్ ఆశించారు. ఎప్పుడూ ప్రజాక్షేత్రంలో ఉండేందుకు ఇష్టపడే సుఖేందర్ రెడ్డి టీఆర్ఎస్ పార్టీలో చేరిన తొలినాళ్లలో రైతు సమన్వయ సమితి





అధ్యక్షుడిగా ప్రభుత్వం నియమించింది. ఎమ్మెల్సీగా ఎన్నికయ్యాక 2019 సెప్టెంబర్ 11 నుంచి గతేడాది జూన్ 3వరకు మండలి ఛైర్మన్ గా పనిచేశారు. మరో మారు ఛైర్మన్ పదవి దక్కడంతో ఆయన ప్రత్యక్ష రాజకీయాలకు దూరమయ్యారనే భావించాలి. అయితే గతంలో గుత్తా శాసనమండలి ఛైర్మన్ అయినప్పటికీ ప్రజలతో, పార్టీ కేడర్ తో సత్సంబందాలు కొనసాగించారు. నాగార్జునసాగర్ ఉపఎన్నిక, గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో గుత్తా తెరవెనక పాత్ర పోషించారు. మండలి ఛైర్మన్ పదవిలో గుత్తా ఎన్నాళ్లు కొనసాగుతారనే విషయం పక్కన పెడితే భవిష్యత్తులో తన కుమారుడి రాజకీయ ఎదుగుదల కోసం ఆయన తాపత్రయ పడుతున్నారు. కొడుకును ఎంపిగా చేస్తే ఇక తనకు తిరుగుండదని భావిస్తున్నారు. కాంగ్రెస్‌లో టిక్కెట్ లభిస్తే గుత్తా కూడా ప్లేట్ ఫిరాయిస్తారని ప్రచారం ఉంది. అయితే అమిత్‌కు కాంగ్రెస్ టిక్కెట్ ఇస్తుందా అన్నది చూడాలి.


# మట్టి పరిమళాలుఅద్దిన కవి కందికొండ

## పాటల్లో అసామాన్య అక్షరాలు నిక్షిప్తం

**వరంగల్:** తెలుగు సినీ పరిశ్రమలో ఇప్పటి వరకు వచ్చిన పాటల రచయితల్లో ఒక్కొక్కరిదీ ఒక్కో ప్రత్యేక శైలి ఉంటుంది. ఎవరికి వారు తమ రచలనతో అద్భుతాలు సృష్టించారు. తమ మట్టిపరిమళాలను వెదజల్లారు. అందులో ఎందరో ప్రజలకు తమదైన శైలిలో సాహిత్యాన్ని అందించి సినీ రంగానికి పరిమళాలు అద్దారు. పాటలేకుండా సినిమాను ఊహించడం కష్టం. అలాంటి సందర్భాల్లో కందికొండ యాదగిరి ఓ సామాన్య కుమ్మర కుటుంబంలో జన్మించి చిత్రసీమలో అద్భుతమైన పాటలు అందించడం..అవి కూడా బహుళ జనాదరణ పొందడం నిజంగా గర్వకారణం. అయితే అనూహ్యంగా చిన్న వయసులోనే అతను మరణించాడు. మార్చి 12న వర్ధంతి. ఎందుకనో నటులకు వచ్చిన గుర్తింపు, ఆర్థిక ప్రోత్సాహం కవులకు రావడం లేదు. అందుకు కందికొండ జీవితమే ఉదాహరణ. నిజానికి పాటల రచయితలు కూడా తమవంతుగా డిమాండ్ చేసే స్థాయి రావాలి. మహబూబాబాద్ జిల్లా నర్సంపేట మండలం నాగుర్లపల్లిలో సాంబయ్య-కొమురమ్మలకు జన్మించిన కందికొండ సినీ రంగంలొఓ తనకు కూడా ఓ పేజీ లిఖించుకుంటారని ఓవరు కూడా ఊహించి ఉండరు. తెలంగాణ ఉద్యమ సమయంలో తన పాటలతో ఊర్రూతలూగించిన కందికొండ సహజకవిగా గుర్తింపు పొందారు. తెలంగాణ పాటలు కూడా చాలా రాశారు. 'చిన్ని మాబతుకమ్మ, 'రేలారే రేలారే' 'కన్నేపల్లి జంగలిలో' మొలగునవెన్నో బతుకమ్మ, ఉగాది,సంక్రాంతి,బోనాల సంస్కృతి పాటలు రాశారు. తెలంగాణ ఉద్యమంలో పండుగల సమయంలో ఎక్కడ చూసినా, విన్నా కందికొండ పాటలే వినబడేవి. తెలంగాణ ప్రజలను చైతన్యం చేశారు.తెలంగాణ పదాలలో భాషకు సౌందర్యం తెచ్చారు. ప్రతి తెలంగాణ పౌరున్ని పాటలు కదిలించాయి. అలాగే బి.సిలపై, కుమ్మరోల్లపై పాటలు రాశారు. పి.జి పొలిటికల్ సైన్సుతోపాటు తెలుగు చదివడంతో పాటు... సినిమా పాటలపై పిహెచ్.డి చేసి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో డాక్టరేట్ పట్టా పొందారు. కందికొండ పాటలు చూస్తే ఆయన గ్రామీణ నేపథ్యం ఎంతగా ప్రభావింత చేసిందే అర్థం చేసుకోవచ్చు. బాల్యంనుంచి కష్టపడి పైకి రావడంతో పాటుకుమ్మర కులంలో నిత్యం మట్టితో మమేకం కావడం వల్ల ఆయనకు సాహింతంలో బాగ చేయితిరిగింది. జానపద పాటలన్నీ అద్భుతాలే. సినిమా రంగంలో దర్శకుడు పూరీజగన్నాద్ 'ఇట్లు శ్రావణి సుబ్రహ్మణ్యం' లో మల్లీ కూయవే గూవా మోగిన అందెలతో పాట రాసే అవకాశం ఇవ్వడంతో తర్వాత 1300లకు పైగా పాటలు రాశారు. దివంతగ సంగీతదర్శకుడు చక్రీ ప్రోత్సాహంతో పాటలు రాసారు. రజినీకాంత్, బాలకృష్ణ చిరంజీవి, జూనియర్ ఎన్టీఆర్, మహేష్‌బాబు, రవితేజ లాంటి పెద్ద హీరోలకు పాటలు రాశారు. అల్లరి పిడుగు, ఆంధ్రవాలా, లింగ, దేశముదురు, ఆప్తుడు,ఒకరాధా ఇద్దరి కృష్ణుల పెళ్లి, చక్రం పోకిరి, దొంగ దొంగది, రణం, పొగరు, చిన్నోడు, స్టాలిన్, ఆదిలక్ష్మి మొదలగు ఎన్నో సినిమాల్లో రాశారు. 'మనసమ్మా నువుండేచోటు చెప్పమ్మా,' 'చూపులతో గుచ్చి గుచ్చి చంపకే', 'గలగలపారుతున్న గోదారిలా..' రామా రామా , మొ దలగునవి ఎన్నో పాటలు మారుమోగాయి. మట్టి మనిషి, మంచితనానికి మారుపేరు. సామాన్యంగా,నిరాడంబరంగా జీవించిన కందకొండ తన జీవితంలో అనేక కష్టాలు ఎదుర్కొన్నారు.

# ఈ రేంజ్‌లో మహేష్ బాబుని చూపిస్తే ఇక పండుగే..





మహేష్ బాబు చేసే కొన్ని యాడ్స్ అద్భుతంగా అనిపిస్తాయి. అడ్వెంచర్స్ చూస్తే.. ఇలాంటి ఓ యాక్షన్ మూవీ తీస్తే బాగుంటుంది కదా? అని ఫ్యాన్స్ అనుకుంటూ ఉంటారు. తాజాగా మరో అలాంటి యాక్షన్ యాడ్ బయటకు వచ్చింది. దీంట్లో మహేష్ లుక్ చూసి ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. మహేష్ బాబు రాజమౌళి సినిమా కోసం అభిమానులు ఎంతగా ఎదురుచూస్తున్నారో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ మూవీ కథ అయితే ఆల్రెడీ రెడీ అయిపోయిందంటూ విజయేంద్ర ప్రసాద్ తెలిపాడు. ఇక ఈ మూవీ ఈ ఏడాది సెట్స్ మీదకు వెళ్తుందన్నది మాత్రం పక్కా సమాచారాం. ప్రథమార్ధంలోనే షూటింగ్‌ను స్టార్ట్ చేస్తారని తెలుస్తోంది. ఇకపై మూడేళ్లు మహేష్ బాబు బయటకు కనిపించొద్దని, యాడ్స్ వంటి వాటిని కూడా చేయొద్దని రాజమౌళి కండీషన్ పెట్టినట్టుగా తెలుస్తోంది. అందుకే ఇలా దొరికిన ఈ కాస్త టైంలోనే యాడ్స్ చేసేసుకుంటున్నాడనిపిస్తోం ది. మామూలుగానే మహేష్ బాబు యాడ్స్ ఫుల్ యాక్షన్ ఎపిసోడ్స్, అడ్వెంచర్‌లతో ఫుల్ ఎంగేజింగ్‌గా ఉంటాయి. థమ్స్ అప్, మౌంటెన్ డ్యూ ఇలా చాలా వాటికి మహేష్ బాబు చేసిన యాడ్స్ బాగానే వైరల్ అయ్యాయి. ఇక ఇప్పుడు తాజాగా చేసిన యాడ్, అందులోని మహేష్ బాబు లుక్, యాక్షన్ సీక్వెన్స్ అన్నీ కూడా హాలీవుడ్ స్థాయిలో ఉన్నాయని ఫ్యాన్స్ అంటున్నారు. ఇదే స్టైల్లో రాజమౌళి సినిమా కూడా ఉంటే అదిరిపోతుందని అనుకుంటన్నారు. మహేష్ బాబు లుక్స్ ఆల్రెడీ శనివారం నుంచి నెట్టింట్లో ట్రెండ్ అవుతూనే ఉన్నాయి. మహేష్ బాబు తన ఇన్ స్టాగ్రాంలో సపరేట్‌గా ఈ ఫోటోలు కూడా షేర్ చేశాడు. ఆ లుక్ చూసి అంతా షాక్ అయ్యారు. ఇదే రేంజ్‌లో రాజమౌళి కూడా లుక్స్ ప్లాన్ చేస్తే అదిరిపోతుందని అంతా అనుకుంటున్నారు. హాలీవుడ్ హీరోలా ఉన్నాడని ఫ్యాన్స్ కామెంట్లు పెడుతున్నారు. రాజమౌళి అయితే ఇప్పుడు తన ఫోకస్ అంతా కూడా 29 మీదే పెట్టేశాడు. మహేష్ చివరగా గుంటూరు కారం అంటూ బాక్సాపీస్ వద్ద మిశ్రమ ఫలితంతో సరిపెట్టుకున్నాడు. ఇక మహేష్ బాబుని తెరపై చూడాలంటే కనీసం మూడేళ్లు ఆగాల్సిందే అని ఫ్యాన్స్ ఫిక్స్ అయ్యారు. ఈ ప్రాజెక్ట్‌లో నాగార్జున కూడా వచ్చాడని సమాచారం. ఇంగ్లీష్ నటిని హీరోయిన్‌గా తీసుకుంటారని టాక్.

# విశ్వంభరలో డబుల్ రోల్ చేయబోతున్న బ్యూటీ..



ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తున్న త్రిష ఇందులో ద్విపాత్రాభినయం చేస్తుందంటూ టాక్ నడుస్తోంది. అయితే దీనిపై ఇంకా అధికారిక ప్రకటన రాలేదు. ప్రస్తుతానికి త్రిష షూటింగ్ సెట్స్‌లో అయితే జాయిన్ అయింది. త్రిష డబుల్ రోల్ చేస్తుందనే వార్తలు రావడంతో మెగాస్టార్ కూడా డ్యుయెల్ రోల్ చేయాల్సిందే అంటూ ఫ్యాన్స్ పోస్టులు పెడుతున్నారు. చిరు డబుల్ రోల్ చేస్తే ఆ కిక్కే వేరు.. ఇలా ఏమైనా ప్లాన్ చేయండంటూ వశిష్టకి సలహాలు ఇస్తున్నారు. మరి వశిష్ట ఏం ప్లాన్ చేశాడో చూడాలి. ఈ సోషియో-ఫాంటసీ థ్రిల్లర్‌లో హీరోయిన్లు సురభి, రమ్య పసుపులేటి, ఈషా చావ్లా కీలక పాత్రలు పోషిస్తున్నారు. అలానే ఈ చిత్రంలో విలన్‌గా రావు రమేశ్ నటిస్తున్నారని తెలుస్తోంది. యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మిస్తోన్న ఈ చిత్రానికి ఎమ్ ఎమ్ కీరవాణి మ్యూజిక్ ఇస్తున్నారు. వచ్చే ఏడాది సంక్రాంతికి ఈ సినిమా థియేటర్లలోకి రాబోతుంది. కొత్త సబ్జెక్ట్‌అయితే ఈ సినిమా టైటిల్ గ్లింప్స్ చూసినప్పు డు చాలా మంది ఫ్యాన్స్ 'జగదేక వీరుడు అతిలోకసుందరి' సినిమాలా ఉంటుందేమో అంటూ అభిప్రాయపడ్డారు.

మరికొంతమంది అయితే ఇది ఆ సినిమాకి సీక్వెల్ లేదా ప్రీక్వెల్ అయి ఉంటుందంటూ పోస్టులు కూడా చేశారు. కానీ ఈ రూమర్లకి డైరెక్టర్ వశిష్ట చెక్ పెట్టారు. ఇది చిరు చేసిన ఏ సినిమాకీ సీక్వెల్ లేదా ప్రీక్వెల్ కాదంటూ తేల్చి చెప్పారు. ఇది చాలా కొత్త సబ్జెక్ట్ అని.. ఈ సినిమా కోసం సరికొత్త ప్రపంచాన్ని సృషిస్తున్నానంటూ హైప్ పెంచేశారు. ఈ చిత్రం నూటికి నూరు శాతం చిరు స్టైల్‌లో ఉంటుందని, అభిమానులకు బాగా నచ్చుతుందంటూ వశిష్ట చెప్పారు. దీంతో చిరు ఫ్యాన్స్ ఈ చిత్రంపై చాలా నమ్మకంగా ఉన్నారు. యంగ్ డైరెక్టర్ అయినప్పటికీ వశిష్ట టేకింగ్‌పై మంచి ఒపీనియన్ ఉంది. కనుక చిరును కొత్తగా చూపిస్తారని మెగా ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. అయితే ఈ సినిమాలో హనుమంతుడిపై ఓ స్పెషల్ సాంగ్ కూడా ఉంటుందనే టాక్ ఉంది. ఎందుకంటే టైటిల్ గ్లింప్స్‌లో హనుమాన్ విగ్రహాన్ని చూపించారు. జగదేకవీరుడు అతిలోకసుందరి చిత్రంలో కూడా జై చిరంజీవ జగదేకవీర అంటూ వచ్చిన పాట పెద్ద హిట్ అయిన సంగతి తెలిసిందే.

# వెంకీ నాగ్ అలా ఎందుకు ట్రై చెయ్యట్లేదు..!



సీనియర్ హీరోలుగా తమ ఫ్యాన్స్‌ని అలరించే సినిమాలు చేస్తున్న వెంకటేష్ నాగార్జున కలిసి సినిమా చేస్తే చూడాలని ఫ్యాన్స్ కోరుతున్నారు. సీనియర్ స్టార్స్ లో డిఫరెంట్ ప్రయోగాలు చేస్తూ తన ఫ్యాన్స్‌ని అలరిస్తూ వస్తున్న విక్టరీ వెంకటేష్, కింగ్ నాగార్జున వారి సినిమాలతో అభిమానులను అలరిస్తూ వస్తున్నారు. నాగార్జున 100 సినిమాలకు దగ్గరగా ఉండగా వెంకటేష్ ఈమధ్యనే 75 సినిమాలను పూర్తి చేశాడు. ఈ ఇద్దరి హీరోలకు ఎవరికి వారికి సెపరేట్ ఇమేజ్ ఉంది. తన కామెడీ, సెంటిమెంట్ ఎమోషనల్ సీన్స్ తో అదరగొట్టేస్తాడు విక్టరీ వెంకటేష్. ఇక కింగ్ విషయానికి వస్తే అది ఇది అని కాదు సినిమా కోసం ఎలాంటి పాత్రలకైనా సిద్ధం అనేస్తారు. అందుకే ఈ ఇద్దరి సినిమాలు ఎక్కువ ఫెయిల్యూర్స్ అనేవి ఉండవు. సీనియర్ హీరోలుగా తమ ఫ్యాన్స్ ని అలరించే సినిమాలు చేస్తున్న వెంకటేష్ నాగార్జున కలిసి సినిమా చేస్తే చూడాలని ఫ్యాన్స్ కోరుతున్నారు. టాలీవుడ్ లో మల్టీస్టారర్స్ ట్రెండ్ ని కొనసాగిస్తున్నాడు వెంకటేష్. ఇప్పటికే మహేష్, పవన్, రాం, వరుణ్ తేజ్ ఇలా ఎలాంటి ఇమేజ్ ఉన్న హీరోలతో అయినా ఆయన స్క్రీన్ షేర్ చేసుకునేందుకు ఓకే అనేస్తున్నారు. నాగార్జున కూడా ఇప్పటికే మంచు విష్ణు, కార్తీ, నాని లాంటి వారితో కలిసి మల్టీస్టారర్స్ చేశాడు. అయితే తెలుగులో ఇమేజ్ తో ముడి పెట్టకుండా కథ డిమాండ్ చేస్తే ఎలాంటి పాత్ర అయినా చేసే ఈ ఇద్దరు హీరోలు కలిసి ఒక మల్టీస్టారర్ చేస్తే చూడాలని అభిమానులు కోరుతున్నారు. మంచి కథ దొరికితే వెంకటేష్ నాగార్జున ఇద్దరు కలిసి నటించడానికి నో చెప్పే ఛాన్స్ లేదు. సీనియర్ హీరోలు కలిసి నటిస్తే ఆ హీరోల ఫ్యాన్స్ అందరికీ ఐ ఫీస్ట్ అన్నట్టే లెక్క. ఎలాగు నాగ్, వెంకీ మధ్య రిలేషన్ కూడా బాగుంది కాబట్టి. ఈ ఇద్దరితో ఒక మల్టీస్టారర్ చేస్తే కచ్చితంగా భారీగా వర్క్ అవుట్ అయ్యే ఛాన్స్ ఉంటుంది. సోలోగా ఎవరి స్టామినా వారిది అయినా వెంకీ, నాగ్ కలిసి మల్టీస్టారర్ సినిమా చేస్తే చూడాలని అటు అక్కినేని ఇటు దగ్గుబాటి ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు. మరి అది ఎప్పటికి కుదురుతుందో.. అసలు జరుగుతుందో లేదో చూడాలి. ప్రస్తుతం వెంకటేష్ తన నెక్స్ట్ సినిమా అనిల్ రావిపుడి డైరెక్షన్ లో చేస్తుండగా.. నాగార్జున నా సామిరంగ హిట్ తర్వాత మరో సూపర్ హిట్ కోసం రంగం సిద్ధం చేస్తున్నాడు.

# పాపం పసోడు నిండా ప్రేమలో మునిగాడు





ఈ ఫోటోషూట్ వీక్షించిన విజయ్ తన ప్రేమను దాచుకోలేదు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తన లేడీ లవ్ కోసం ఒక తీపి సందేశాన్ని ఇచ్చాడు. ఇతగాడి ప్రేమ పిచ్చి పీక్స్‌కు చేరుకుంది. నువ్వు లేని నేను లేను.. జన్మజన్మల బంధం మనది! అంటూ ఆమెను వీడి ఉండటం లేదు! ఇక తనకు సరిజోడు, నచ్చిన చెలికాడు చిక్కాడు! అంటూ ఆమె కూడా అంతే సంబరపడుతోంది. ప్రస్తుతానికి ఆ ఇద్దరి మధ్యా బంధం పెనవేసుకుంది. ఇన్‌స్టా, ఎక్స్, టీవీ, యూట్యూబ్ వేదిక ఏదైనా ఈ జంట గురించే ముచ్చట. అంతగా ఇటీవలి కాలంలో ఇండస్ట్రీ చర్చల్లోకొచ్చిన వేరొక ప్రేమకథ లేదు. ఇంతకీ ఇదంతా ఎవరి గురించి అంటే... మిల్కీ వైట్ బ్యూటీ తమన్నా- విజయ్ వర్మ ప్రేమాయణం గురించే ఈ స్టోరి. పాకిస్తాన్ లో ఏ తెలుగు హీరో టాప్‌లో విజయ్ వర్మ, తమన్నా భాటియా నడుమ ఓటీటీ తెరపై అద్భుతమైన కెమిస్ట్రీ వర్కవుటైంది. అంతేకాదు.. ఇది తెరవెనక కెమిస్ట్రీకి కూడా దారి తీసింది. లస్ట్ స్టోరీస్ 2లో చెలరేగిపోయిన ఈ జంట అటుపై తెరవెనక చాలా కథలు నడిపిస్తోందని మీడియాలో కథనాలొచ్చాయి. ఇక ఈ ఇద్దరూ తమ మధ్య డేటింగ్ గురించి బహిరంగంగానే అంగీకరించారు. ఒకరంటే ఒకరికి పరస్పర గౌరవం ప్రేమను చాటుకున్నారు. తమ సంబంధాన్ని అధికారికంగా చేసినప్పటి నుండి తమన్నా - విజయ్ తరచుగా ఒకరి సోషల్ మీడియా పోస్ట్‌లపై ఒకరు తీపి వ్యాఖ్యలను ఎక్స్ ఛేంజ్ చేసుకోవడం కనిపిస్తోంది. ఇటీవల తమన్నా ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక ఈవెంట్ నుండి అద్భుతమైన ఫోటోలను షేర్ చేసింది. ఈ పోస్ట్‌లో, బ్లాక్ అండ్ వైట్ డిజైనర్ చీరను ధరించి కనిపించింది. ఈ ఫోటోషూట్ వీక్షించిన విజయ్ తన ప్రేమను దాచుకోలేదు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తన లేడీ లవ్ కోసం ఒక తీపి సందేశాన్ని ఇచ్చాడు. ఫైర్- హార్ట్ ఎమోజీలతో పాటు "మహిళా దినోత్సవ శుభాకాంక్షలు ప్రియురాలు" అని విజయ్ వర్మ అందమైన సందేశాన్ని రాశాడు. తమన్నా భాటియా బ్లాక్ అండ్ వైట్ చీర.. ఫ్లోరల్ డిజైన్ బ్లాక్ బ్లౌజ్‌తో ఎంతో అందంగా కనిపిస్తోంది. దేశాల్లో రికార్డులు బ్రేక్ చేసిన క్రైమ్ సిరీస్ విజయ్ - తమన్నా జంట లండన్‌లో కొందరు సన్నిహితులతో కలిసి కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. అయితే ఈ జంట లండన్ షికార్ చాలా పెద్ద చర్చకు తెర తీసింది. అప్పటికే సుజోయ్ ఘోష్ దర్శకత్వం వహించిన లస్ట్ స్టోరీస్ 2లో ఈ జంట కెమిస్ట్రీ సాన్నిహిత్యం అందరి దృష్టిని ఆకర్షించింది. ఇప్పుడు నిజ జీవితంలోను రొమాన్స్ స్టార్టయిందంటూ ఒకటే ప్రచారం మొదలైంది. అయితే ఈ వార్తలను ఖండించని జంట తాము ప్రేమలో ఉన్నామని ధృవీకరించింది.



# కుబేర వెనుక ఇంత కథ ఉందా?

'కుబేర' టైటిల్ వెనుక చాలా కథే ఉంది. కుబేరుడు అంటే కోటీశ్వరుడు. ఏడుకోవడలవాడికే అప్పులి చ్చిన వారిగా కుబేరని చెబుతారు. ఇక్కడ అందం అనే పదంతో సంబంధం లేదు. ధనుష్ కథానాయకుడిగా శేఖర్ కమ్ముల ఓ చిత్రాన్ని తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. కింగ్ నాగార్జున కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇటీవలే 'కుబేర' అనేది చిత్ర టైటిల్ గానూ ప్రకటించారు. ఈ సందర్భంగా ధనుష్ బిచ్చగాడి లుక్ రివీల్ చేసారు. అయితే అక్కడ టైటిల్ కి- ధనుష్ లుక్ కి ఏ మాత్రం సంబంధం లేదు. దీంతో కమ్ములా ఏం చెప్పబోతున్నాడు? అసలు కథ ఏంటి? టైటిల్ కి ఆ పాత్రకి ఎలా జస్ట్ ఫై అవుతుందం టూ రకరకాల విశ్లేషణలు తెరపైకి వస్తున్నాయి. మూడేళ్లలో 45 కొరియర్లలో 2000 కోట్ల డ్రగ్స్ విదేశాలకు కానీ 'కుబేర' టైటిల్ వెనుక చాలా కథే ఉంది. కుబేరుడు అంటే కోటీశ్వరుడు. ఏడుకోవడలవాడికే అప్పులి చ్చిన వారిగా కుబేరని చెబుతారు. ఇక్కడ అందం అనే పదంతో సంబంధం లేదు. అయితే ఈ పాత్ర కోసం శేఖర్ కమ్ములా కుబేరుడి పూర్వ జన్మ అయిన గుణనిధి ఆధారంగా చేసుకున్నట్లు కనిపిస్తుంది. పురాణంలో సూత మహర్షి చెప్పిన దాని ప్రకారం బ్రాహ్మ ణ వంశానికి చెందిన గణనిధి వ్యసనాలు..దొంగతనాలు బానిసై సులభమైన డబ్బు సంపాదన మార్గంలో వెళ్తాడు.తండ్రికి నిజం తెలిశాక గుణనిధి కట్టుబట్టలతో పారిపోయి ఒక శివాలయంలో తల దాచుకుంటాడు. అక్కడ జాగారం చేసిన భక్తులకు పుణ్యం దక్కే పని చేసాక కాలుజారీ నంది తల తగిలి అక్కడే చనిపోతాడు. ఆ ఫలితంగా తర్వాత జన్మలో కుబేరుడిగా పుడతాడు. ఇది కృతయుగంలో కనిపించే కథ. కుబేరుడు అంటే శివభక్తుడు. తన తపస్సుకు మెచ్చే గరళకంఠుడు మంచి వరాలిస్తాడు. శేఖర్ కమ్ములా కేబేర కథ వెనుక ఈ చరిత్ర అంతా ఉందని అనిపిస్తుంది. %ూశ్రీంశీ =ఝు౦% - టాలీవుడ్ లో నెంబర్-1 ఇంకా ఖాళీగానే! ధనుష్ పాత్రని చాలా ఎనాలసిస్ చేసి రాసాడని చెప్పొచ్చు. ఆ పాత్రని..కథని ముంబై మాఫియా బ్యాక్ డ్రాప్ కి లింక్ చేస్తూ రాసిన స్టోరీ అనిపిస్తుంది. నాగార్జున...ధనుష్ ని వెంటాడే ఈడీ అధికారిగా కనిపిస్తా డన్నది మరో సమాచారం. మరి ఈ ప్రచారంలో నిజమెంతో తెలియాల్సి ఉంది.

# ఇతరుల సోది ఇలా తప్పించుకోండి శ్రియ

ఇతరులు చెప్పే సోది మాటలు తప్పించుకోవాలంటే, ఇతరులు మన గురించి పదే పదే మాట్లాడుతూ ఉంటే వాటిని పట్టించుకోవద్దు అనుకుంటే రోజుకు ఒక గ్యాలెన్ మంచి నీళ్లు తాగాలి. రెండు దశాబ్దాలుగా సినిమా ఇండస్ట్రీలో తన అందాల ఆరబోత తో మరియు నటన ప్రతిభ తో కొనసాగుతూ వస్తున్న ముద్దుగుమ్మ శ్రియా సరన్. ఈ అమ్మడు ఈ మధ్య కాలంలో బాలీవుడ్ లో ఎక్కువ సినిమాలు వెబ్ సిరీస్ ల్లో నటిస్తోంది. ఈమె తాజా ప్రాజెక్ట్ షో టైమ్ ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. రెగ్యులర్ గా సోషల్ మీడియా ద్వారా అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేస్తూ ఉండే ముద్దుగుమ్మ శ్రియ సరన్ ఈసారి ఒక ఆసక్తికర టిప్ ను షేర్ చేసింది. నెట్టింట ప్రస్తుతం శ్రియ షేర్ చేసిన ఆ పోస్ట్ అందరి దృష్టిని ఆకర్షిస్తూ వైరల్ అవుతోంది. శ్రియ ఇతరులు చెప్పే సోది మాటలు తప్పించుకోవా లంటే, ఇతరులు మన గురించి పదే పదే మాట్లాడుతూ ఉంటే వాటిని పట్టించుకోవద్దు అనుకుంటే రోజుకు ఒక గ్యాలెన్ మంచి నీళ్లు తాగాలి. అలా తాగడం వల్ల ఎక్కువ సార్లు వాష్ రూమ్ కి వెళ్లే అవకాశం ఉంటుంది. తద్వారా అనవసర ఆలోచనలు ఉండవని సరదాగా పోస్ట్ చేశాడు. శ్రియా సెన్సాఫ్ హ్యూర్ కి అంతా కూడా ఫిదా అవుతున్నారు.



# బాబాయి - అబ్బాయి ఫైట్ తప్పదా...?

## ఆసక్తిగా ఎదురు చూస్తున్న సినిమాలు 'దేవర' మరియు బాలకృష్ణ 109

నందమూరి ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న సినిమాలు 'దేవర' మరియు బాలకృష్ణ 109 కాస్త అటు ఇటుగా ఒకే సమయంలో వచ్చే అవకాశాలు ఉన్నాయంటూ ఇండస్ట్రీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. నందమూరి ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న సినిమాలు 'దేవర' మరియు బాలకృష్ణ 109 కాస్త అటు ఇటుగా ఒకే సమయంలో వచ్చే అవకాశాలు ఉన్నాయంటూ ఇండస్ట్రీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. బాలయ్య - బాబీ కాంబోలో రూపొందుతున్న సినిమాను మొన్నటి వరకు సమ్మర్ చివరి వరకు విడుదల చేయాలని భావించారు. బాలకృష్ణ రాజకీయ కారణాలు ఇతరత్ర విషయం కారణంగా బాలయ్య 109 సినిమా





సమ్మర్ కి విడుదల అవ్వడం సాధ్యం కాదని.. అక్టోబర్ లో సినిమాను దసరా కానుకగా లేదా దీపావళి కానుకగా విడుదల చేసే విధంగా నిర్మాతలు ప్లాన్ చేస్తున్నట్లుగా పుకార్లు షికార్లు చేస్తున్నాయి. 2000 కోట్ల డ్రగ్స్ విదేశాలకు ఇప్పటి వరకు విడుదల విషయంలో బాలయ్య సినిమా మేకర్స్ ఎలాంటి ప్రకటన చేయలేదు. కానీ రకరకాలుగా లీక్ లు మాత్రం వస్తున్నాయి.